## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.21.06.2018.**

# పట్టుబడ్డ ఈవ్‌టీజర్లకు మార్పు దిశగా కౌన్సిలింగ్ ప్రక్రియ

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు ప్రభుత్వం ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు "మహిళా మిత్ర" పేరుతో ప్రత్యేక విభాగాన్ని రాష్ట్రంలోనే ప్రప్రధమంగా ఏర్పాటు చేయడం జరిగింది. సమస్యల వద్దకే పోలీస్ అనే నినాధంతో ఈ విభాగం పనిచేస్తూ, సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యలకు పరిష్కారం చూపించడం, మహిళా హక్కులను కాపాడి, వారికి పూర్తి భరోసా, భద్రత కల్పించి ఆత్మస్థైర్యాన్ని అందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించి వాటిని అమలు చేయడం జరుగుతోంది.

ఈ క్రమంలో నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్దేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేసి, విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని, పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు వాసవ్య మహిళా మండలిలో కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం విధితమే.

ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో అదుపులోకి తీసుకున్న మొత్తం 163 మంది ఈవ్‌టీజర్లకు ది.21.06.2017న వాసవ్య మహిళా మండలిలో కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది.

**<u>అదుపులోకి తీసుకున్న ఈవ్‌టీర్ల వివరాలు జోన్‌ల వారిగా :</u>**

- ✯ సెంట్రల్ జోన్ -30
- ✯ ఈస్ట్ జోన్ -25
- ✯ సౌత్ జోన్ -47
- ✯ నార్త్ జోన్ -35
- ✯ వెస్ట్ జోన్ -26

కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్‌లు మరియు మహిళా మిత్ర సభ్యులు పాల్గొని జీవితంలో జరిగే పొరపాట్లను మనిషి సరిదిద్దుకుని, మంచి పనులకు శ్రీకారం చుట్టాలని ఈవ్‌టీజర్లకు తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరికీ కుటుంబ వ్యవస్థ ఉంటుందని అందులో తల్లిదండ్రులు, అక్కచెల్లెళ్ళు అనే బంధాలు ఉంటాయని, ఈవ్‌టీజింగ్ చర్యలు కుటుంబ సభ్యులు కూడా సహించరన్నారు. ఈవ్‌టీజింగ్ చర్యల వలన చాలా మంది మహిళలు ఆత్మహత్యలు చేసుకోవడం, చేస్తున్న ఉద్యోగాలు మానివేయడం కొన్ని సందర్భాల్లో బయటకు రావడానికి భయపడటం జరుగుతుందన్నారు. మన కుటుంబ సభ్యులు లేదా సొంత వ్యకులకు ఇటువంటి ఈవ్‌టీజింగ్ చర్యలు ఎదురైతే మనమెంత బాధపడతామో అర్థం చేసుకుని, తోటివారి ఏడుపులు మనకు ఆనందాన్ని ఇవ్వదని గ్రహించి, భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడకుండా పరివర్తన చెందాలని ఈవ్‌టీజర్లకు హితవు పలికారు. ప్రతి మనిషిలో పలు విధాలైన స్వభావాలు ఉంటాయని, మనిషి మనసులో మహిళలపై ఉన్న కొన్ని దురభిప్రాయాలు మరియు అపోహలను తొలగించాలనే ఉద్దేశ్యంతో ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఈవ్‌టీజర్లకు తెలియజేశారు.

కార్యక్రమంలో మహిళా మిత్ర సభ్యులు, కౌన్సిలర్‌లు, వాసవ్య మహిళా మండలి శ్రీమతి కీర్తి, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--- xx ---